# చిగురించిన హృదయాలు

— మైలవరపు సత్యనారాయణ

హిందూ కాలేజీలో హరితకు ఇంగ్లీషు లెక్చరరుగా ఉద్యోగం వచ్చింది. మొదటిరోజు కాలేజీ ఆవరణలో అడుగుపెట్టిన ఆమెకు అక్కడి వాతావరణం చూసేటప్పటికి గుండెల్లో భయం చోటుచేసుకున్నది. కొత్త చోటులో అలవాటు పడేవరకు కొత్తగా వుంటుందని మనసుకు ధైర్యం చెప్పుకుని ముందుకు కదిలింది.

ప్రిన్సిపాల్ ప్రకాశంగారు హరితకు అక్కడ వున్న లెక్చరర్స్ అందరినీ పరిచయం చేశారు. అక్కడ లెక్చరర్స్ ఆమెయందు అభిమానం, ఆత్మీయత కనబరిచారు. వాళ్ళందరూ కలుపుగోలుగా మాట్లాడుతుంటే హరితకు ఎక్కడలేని ధైర్యం వచ్చింది.

ప్రథమంగా బి.ఎ ఫస్టు యియర్ క్లాసుకు వెళ్ళింది. ప్రతి విషయాన్ని సులభంగా అర్థమయ్యేటట్టు చెప్పటంతో ఆమెయందు విద్యార్థులలో గౌరవ భావం స్థిరపడింది. కాలేజీ జీవితం హరితకు ఆనందంగా గడిచిపోతుండేది. రిక్రియేషన్ కొరకు విద్యార్థులచేత నాటికలు వేయించటం డిబేటింగు కాంపిటేషన్స ఇంకా చాలా కార్యక్రమాలు నిర్వహించేది. హరిత ఏ పని ప్రారంభించినా తెలుగు లెక్చరరు వేదాచలం పూర్తి సహకారాన్ని అందజేసేవాడు. త్వరలోనే హరిత అందరి ప్రశంసలకు పాత్రురాలయింది.

హరితకు కాలేజీ జీవితం మూడు నెలలు మూడు క్షణాలలా గడిచిపోయాయి. అంత పెద్ద కాలేజీలో ఆమెకు తెలియని వారంటూ లేరు. కాని ఎకనా

---

మాట్లాడుకోవచ్చుగాని, లోపలికిపదండి" అంటూ వంట యింటిలోకి దారితీసింది కాంతమ్మ. ఆమె వెనకాలే యువదంపతులిరువురూ లోపలకు నడిచారు.

విశ్వనాథంగారికి హఠాత్తుగా కోడలన్న మాటలు జ్ఞప్తికి వచ్చాయి. ఆయన మనస్సులోనే అనుకున్నారు-

"కోడలిగా ప్రవేశించి కూతురుగా మెలగటం ప్రతి స్త్రీ హక్కు కాదు. ధర్మం, విద్యుక్త ధర్మం."

ఆయనకోఱ మిసాల వెనక ఒక చిరునవ్వు గర్వంగా తొంగి చూచింది. బహుశా ఆయనకు అలాంటి కోడలు దొరికిందనేమో. ★

ఫిజిక్స్ లెక్చరర్ రామకృష్ణ మాత్రం హరితను గుర్తించనేలేదు. కనీసం ఆమె ఎవరో కూడ తెలియదు. హరిత మాత్రం ప్రతిరోజూ అతన్ని గమనించేది. వైట్ ప్యాంటుమీద లేతరంగు షర్టు వేసుకుని నిండుగా కనిపించేవాడు. ఎవరితో సంబంధం లేకుండా దూరంగా కూర్చుని పుస్తకంలో లీనమైపోయేవాడు. ఎన్నిరోజులు గమనించినా అతని పద్ధతి మారేదికాదు. రామకృష్ణ స్వభావానికి అలవాటు పడిన మిగతా స్టాఫ్ ఆ వైపుకి వెళ్ళేవారు కాదు. హరితకు అతన్ని గురించి తెలుసుకోవాలనే ఉత్సుకత కలిగి వేదాచలంగారిని అడిగింది.

హరిత వంక ప్రశ్నార్థకంగా చూసి "ఈ రోజు ఆయన గురించి అడుగుతున్నారేమిటి?"

"వేరే ప్రత్యేకత ఏమీ లేదులెండి. ప్రతిరోజూ గమనిస్తున్నాను. కాని అసలు అతను మన ప్రపంచంలో వున్నట్లు కనిపించడు. మరి పాఠాలు ఎలా చెప్తున్నారో!"

"రామకృష్ణ "ఎకనామిక్స్"లో జీనియస్ హరితాదేవీ! ఆంధ్రా యూనివర్శిటీ ఫస్టుక్లాస్ స్టూడెంటు అతను. కమిటీవాళ్ళు అతన్ని పిలిచి ఉద్యోగం ఇచ్చారు. నిజంగా రామకృష్ణ గొప్ప అదృష్టవంతుడు. అతను చదువుకున్న విషయాన్నితరులని అర్థం చేసుకోవటం వేరు. మళ్ళీ ఆ విషయాన్నే మరింత విడమర్చి చెప్పే నేర్పు అతనిలో వుంది. యీనాటికి కూడ అతని సబ్జక్టులో ఎవరూ తప్పుపట్టటం అంటూ జరగలేదు." అతని గొప్పతనాన్ని వింటూ అలాగే కూర్చుండిపోయింది. వేదాచలం ఆమె వంక చూస్తూ మళ్ళీ చెప్పాడు. "రామకృష్ణ ప్రఖ్యాత నవలా రచయిత. బహుశా మీరు కూడ అతని రచనలు చదివే వుంటారు." హరిత ఆ మాట వినగానే ఆశ్చర్యపోయింది. తను అభిమానించే రామకృష్ణా! ఎన్నోరోజులనుంచి అతన్ని చూడాలనుకునేది. సంతోషం పట్టలేక అన్నది. "నా అభిమాన రచయిత రామకృష్ణ! సాహిత్య ఎకాడమీ అవార్డు పొందిన నవల "కనిపించే జీవితంలో కనిపించని పిలుపు" ఇంకా కళ్ళ ముందు కనిపిస్తూ వున్నట్లు వుంది. ఆయనకు ఎన్నో ఉత్తరాలు వ్రాశాను. మళ్ళీ మీ నవల చదివే భాగ్యం ఎప్పుడు కలుగచేస్తారని. యింతవరకూ సమాధానం లేదు. మళ్ళీ ఆయన నవలలు వ్రాయలేదా వేదాచలంగారూ!"

"అతనే వస్తున్నాడు. మీ సందేహాలన్నీ అడగండి నాకు క్లాస్ వుంది. వెళ్ళొస్తాను" అంటూ వెళ్ళిపోయాడు.

రామకృష్ణ దగ్గరకు రాగానే హరిత నమస్కారం చేసింది. అతను తల ఎత్తి ప్రతి నమస్కారం చేశాడు. "మీరు కొత్తగా ఎపాయింట్ అయి వచ్చినట్లున్నారు. మీ పేరు హరిత కదూ!"

"నా పేరు మీకెలా తెలుసు?"

చిన్నగా నవ్వాడు "మీ అందరితో పరిచయం లేకపోయినా, మీ పేర్లు మాత్రం వినిపిస్తూంటాయి. అందుకే

మీరు చెప్పకుండానే మీ పేరు చెప్పాను!"

రామకృష్ణ హరితకు ఎదురుగా కూర్చున్నాడు "రామకృష్ణగారు ప్రఖ్యాత రచయిత అని వేదాచలంగారు చెప్పారు. మీ నవలలన్నీ చదివాను. చాల బాగా వ్రాశారు."

ఆమె అభిమానంతో చెపుతుంటే, అతను అనక్తిగా చూశాడు.

హరిత సర్దుకూర్చుంటూ అన్నది. "నా అభిమాన రచయితలు యిద్దరు. ఒకరు షేక్స్పియర్. మరొకరు మీరు. మీరచనల్ని చదివి వూహించుకున్నాను. మీరిలా వుంటారని. మిమ్మల్ని చూసిం తరువాత నా వూహలతో నిర్మించిన రామకృష్ణలా లేరు."

రామకృష్ణ పెద్దగా నవ్వాడు ఆమె మాటలకు. హరిత వింతగా చూసింది.

"మీలాగే ఒకామె "షేక్స్పియర్" ను అభిమానించింది అతని రచనలు చదివి అతని రూపాన్ని వూహించుకుని గాఢంగా ప్రేమించింది. ఆమె ప్రేమతో షేక్స్పియర్ కు ఎన్నో వుత్తరాలు వ్రాసింది తనను వివాహం చేసుకోమని. చివరికి ఆమె అతన్ని పెళ్ళి చేసుకుందామని తనదేశం వదలి లండన్ వెళ్ళింది. షేక్స్పియర్ ను చూసి స్తాణువై పోయింది. పరోక్షంగా అతనెంతో అందగాడని వూహించుకుని ప్రత్యక్షంగా అతని రూపాన్ని అందవిహీనంగా చూసే టప్పటికి అసహ్యించుకుని వెళ్ళి పోయింది. అప్పటి నుంచి అతని రచనలు చదవటం మానేసిందట. అలాగే మీరు వూహించుకున్నట్లుగా వుండలేదని?"

రామకృష్ణ అలా మాట్లాడుతుంటే ఆనందంగా నవ్వుతూ అన్నది హరిత. "నా వూహలలో వ్యక్తి కన్నా చాల అందంగానూ, బలిష్టంగానూ వున్నారు."

ఆమె వంక గంభీరంగా చూసి తల దించుకున్నాడు రామకృష్ణ.

"మీరు యిప్పుడేం నవల వ్రాస్తున్నారు?"

"నవలలు వ్రాయటం మానేసి చాల రోజులయింది. నేను వ్రాసే విషాదాంతాలు చదవలేక విసుగుపుట్టి అభిమానులు వుత్తరాలు వ్రాశారు. గుండెల్ని సైతం ఏడిపించే ముగింపులు తృప్తిగా వుండటంలేదని, సాధ్యమయినంత వరకు సుఖాంతం చేయమని కోరుతూ వచ్చారు. వాళ్ళకోసం నా పద్ధతి మార్చుకోలేనని పించింది, వాళ్ళందరికీ బాధను కలిగించేది నేను మాత్రం ఎందుకు వ్రాయాలని విరమించుకున్నాను."

"పాఠకులకు నచ్చే విధంగా వ్రాయాలని ప్రయత్నించండి."

"అలా వ్రాయటం అసంభవం. ఏ రచయితా కూడ తను వూహించుకున్న కథకు రూపాంతరం చేకూర్చాలన్నే ప్రయత్నిస్తాడు కాని, ఎదుటివారి కోరికకు తన వూహను చంపుకోలేడు."

హరిత కొంచెంసేపు ఆగి అడిగింది "రామకృష్ణగారూ! మీరు వ్రాసే కథలు సంఘానికి వుపయోగపడాలనే వ్రాస్తు

న్నారా? కేవలం మీతృప్తికోసం వ్రాస్తున్నారా!"

"ప్రతి రచయిత అందరికీ ఉపయోగపడే రచనలు చేయాలనేగా మీ అభిప్రాయం మీరు అన్నట్లుగా రచయిత వ్రాసే విషయంలో ఒక ప్రయోజనం సిద్ధించాలి. అతని వ్రాతల్నించి సంఘంలో అలుముకున్న కుళ్ళును పారద్రోలాలి. మానవుని జీవితానికి చైతన్యం కలిగించాలి. అప్పుడే రచయిత ఉపయోగం, యిలా ఎవరో కొద్దిమంది వ్రాస్తారు. తప్ప మిగిలిన వాళ్ళు వారి తృప్తికోసం, లేదా పేరు కోసం వ్రాస్తుంటారు. మనసులో అణచుకుంటున్న బాధను వ్యక్తపరచుకోడానికి వ్రాసి తృప్తి పడుతూంటారు."

"మరి మీతృప్తికోసం వ్రాసుకుంటున్నవి మానేస్తే, మీలో అసంతృప్తి ప్రబలమయి మీకు ప్రశాంతతను దూరం చేయదూ!"

"నవలలు వ్రాస్తూనే వున్నాను, కాని పత్రికలకు పంపటం మానేశాను!"

హరిత అతని వంక జాలిగా చూసింది. జీవితంలో భరించలేని బాధను అనుభవిస్తూకూడ పైకి సంతోషాన్ని వులుముకుంటున్నాడు. తనూహించుకున్న కోరికలు తీరలేదని, తన రచనలలో వ్రాసుకుని తృప్తి పడుతున్నాడనుకుంది.

క్లాస్ టైమ్ అవటంతో రామకృష్ణ బుక్స్ తీసుకుని హరితకుచెప్పి వెళ్ళాడు అతను వెళ్ళినవైపే చూస్తూ కూర్చుండిపోయింది.

రామకృష్ణ, హరిత బాగా సన్నిహితులయ్యారు. అతనిమీద ప్రత్యేకమయిన అభిమానం పెంచుకున్నది. అతనితో మాట్లాడనిదే తృప్తిగా వుండలేకపోయేది. ముఖ్యంగా రామకృష్ణ అందం హరితని ఆకర్షించింది. అతనికి చేరువ కావాలని, అతని బాధను మరిపింపచేసి, నిండుగా నవ్వుతూండేటట్లు చేయాలని ప్రయత్నించేది.

కాలేజీ మ్యాగజైన్‌కు హరితను ఎడ్వైజర్‌గా వేశారు. అప్పటినుంచి రామకృష్ణచేత మంచి "ఆర్టికల్" వ్రాయించాలని నిర్ణయించుకున్నది.

"రామకృష్ణగారూ! మన కాలేజి మ్యాగజైన్‌కు మీరు ఒక ఆర్టికల్ వ్రాసి యివ్వాలి. స్టూడెంట్స్ ఎక్కువగా కోరుకున్నారు" అని ఒకరోజు అడిగింది రామకృష్ణని.

"నా నిర్ణయానికి బాధపడరనుకుంటాను హరితాదేవీ! ఈ విషయంలో మాత్రం నన్ను క్షమించాలి. మనం ఏది వ్రాసినా, వ్రాసే విషయం విద్యార్థులకు ఉపయోగపడేటట్లుగా, వాళ్ళ భావి జీవితానికి సూచనగా వుండాలి. ఈ సమయంలో వాళ్ళకోసం వ్రాసేటంతటి శక్తి వుత్సాహం నాలో లేవు."

"మీకు సహకరించేందుకు హరిత ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది. ఎంతటి సహాయం కావలసినా అందజేస్తాను" అతనిచేత ఎలాగయినా వ్రాయించాలనే పట్టుదల, ఆమె మాటలలో కనిపించటంతో రామకృష్ణ అన్నాడు. "మీరే

ఎందుకు వ్రాయకూడదు. మీకే కావలసినా నానుంచి తప్పక లభిస్తుంది!"

"నిజంగానే అంటున్నారా!"

"మీతో అబద్ధం చెప్తానా!" ఆప్యాయత ధ్వనించింది అతని కంఠంలో.

హరిత అతని కెదురుగా కుర్చీలో కూర్చుని ప్రశ్నించింది "మీకు కథలు వ్రాయాలనే సంకల్పం ఎందువల్ల కలిగింది?"

"నా విషయం మ్యాగజైన్‌లో వ్రాస్తారా!" ఆమె అలా అడుగుతుంటే అనుమానం వ్యక్తపరిచాడు

"నాతో అబద్ధం చెప్పనని మాటయిచ్చారు మీరు. ముందు నా ప్రశ్నకు సమాధానం కావాలి!"

రామకృష్ణ చాలసేపు అలాగే చూస్తూ కూర్చుండిపోయాడు. ఆమె ప్రశ్నకు సమాధానం ఎలా చెప్పాలని గతం కళ్ళముందుకు వచ్చేటప్పటికి కూర్చోలేక వరండాలోకి వచ్చాడు. హరిత అర్థంగాని దానిలా అతని వెనుకే అనుసరించింది. అతను మళ్ళీ లోపలకు వెళ్ళి కూజాలో మంచినీళ్ళు తాగివచ్చి కుర్చీలో కూలబడ్డాడు. హరిత అయోమయంగా వచ్చి కూర్చుంది

రామకృష్ణ కుర్చీవెనక్కి వాలి చెప్పటం ప్రారంభించాడు. "నేను బి.ఏ. చదువుతున్నప్పుడు మా కాలేజి మాగ్జైన్‌కు చాలమంది కథలు, గేయాలు, వ్యాసాలు వ్రాసి యిస్తూండేవారు. పుస్తకం ప్రింట్ అయి మా చేతులలోకి రాగానే కథలు వ్రాసినవాళ్ళు ఆనందంతో ఎగిరిపడేవారు, తాము రచయితలమయినామని. నాకూ ఎందుకనో ఆకోరిక జనించింది. ఏదయినా ఒక కథ వ్రాయాలని నా పేరు పుస్తకంలో చూసుకుని రచయితనని పించుకోవాలని ఉబలాటపడేవాడిని. కాని నేను మనసులో ఒక కథను వూహించుకున్నట్లుగా కాగితంపై వ్రాయలేకపోయేవాడిని. ఎలాగయినా వ్రాయాలనే పట్టుదల, ఎంత ప్రయత్నించినా కూడ వ్రాయలేకపోవటంతో నిరాశతో క్రుంగిపోయేవాడిని,

ఒకసారి పత్రిక చదువుతుండగా ప్రముఖరచయిత్రి "వసుంధర" పరిచయం కనబడటంతో ఆసక్తిగా చదివాను. వసుందర ప్రారంభంలో నాలాగే అవస్థలు పడిందట చివరికి వాస్తవికంగా జరిగే విషయాలు వ్రాస్తుంటే. ఆదే అలవాటు కలుగుతుందని వ్రాసింది. మొదట్లో లెక్కల మాస్టారుకు తన స్నేహితురాలికి మధ్యజరిగే ప్రేమ కలాపాల్ని యథాతథంగా వ్రాసిందట. క్రమంగా ఆమె వాస్తవికతను జోడిస్తూ కల్పితంగా వ్రాసే పద్ధతి అలవడిందని, తాను ప్రత్యేకంగా రచయిత్రి కావడానికి కారణాలు ఏమీ లేవని వ్రాసింది.

అప్పటినుండి నాలో ఆలోచనలు రేకెత్తేవి. వాస్తవికతకు సంబంధించిన విషయంకోసం ఆలోచించి చివరికి ఒక నిర్ణయానికి వచ్చాను. నాకు ఇందిరకు మధ్య జరిగే సంభాషణ వ్రాస్తే బాగుంటుందనిపించింది. ఇందిర మాయింటి కెదురుగావున్న కరణంగారి అమ్మాయి.

మేమిద్దరం చిన్నతనంనుంచి ఒకచోటనే పెరగటంతో ఇందిర అంటే నాకు ప్రాణంకన్నా ఎక్కువగా వుండేది. నాతో ఆప్యాయతగా, అభిమానంగా మాట్లాడుతుంటే ఆమెతెంత ఎన్ని యుగాలైనా క్షణాల్లో గడిపివేయవచ్చు ననిపించేది. ఆమె అందాన్ని ఆరాధించే వాడిని, నాలో వూహలు వూడల్లా పెరిగిపోయాయి. సెలవలకు యింటికి వెళ్ళి ఇందిరను ఎప్పుడు చూద్దామా అనిపించేది. మళ్ళీతిరిగి బందరు వచ్చే యాలంటే బాధగా వుండేది. ఆమెకు దూరంగా వుండలేకపోతున్నా నెందుకని ప్రశ్నించుకునే వాడిని. ఇందిర కదలే ప్రతి కదలిక నాకోసమే అన్నట్లుగా వుండేది. ఆమె చూపుల్లోని వీక్షణ నాకోసమేనని భావించేవాడిని. నా ప్రేమను ఆమెకి తెలియపరచాలని ఎప్పటి నుంచో ప్రయత్నించేవాడిని. కాని ఆమెను చూస్తుంటే మనసు తీయగా వూహించుకునేవా.

నేను ఎప్పటినుంచో ఇందిరకు ప్రేమలేఖ వ్రాయాలని ప్రయత్నించే వాడిని. అది సభ్యత కాదేమోనని భయమేసేది. కథరూపంగా నాయిక ఇందిరకు రామకృష్ణ అనే నాయకుడు వ్రాసినట్లుగా వ్రాశాను. కథకోసం వ్రాసిన ఆ వుత్తరాన్ని చూసుకుని నిజంగా ఇందిరకే వ్రాశాననుకుని తృప్తి పడ్డాను. కథ పూర్తిచేయగలననే ఉత్సాహం నాలో ప్రవేశించింది,

నా కథ అసంపూర్తిగా నిలిచిపోయింది. కథపూర్తి కాకుండానే, నేను వ్రాసిన వుత్తరం నానుంచి వెళ్ళిపోయి ఇందిరకు చేరింది. అది ఇందిరకు ఎలా చేరిందో మాత్రం తెలియదు. ఆ కాగితాన్ని తీసుకుని ఇందిర వూగిపోతూ వచ్చింది కోపంతో. "నీ మంచి తనంతో ఎంతటి దుర్మార్గాన్నైనా చేయగలవని నిరూపించావు స్నేహంగా వుంటున్న నీలో ఈ నీచత్వం ఎందుకు కలిగింది. నీకూ, నాకూ ఎటువంటి సంబంధం వుందని ఈ వుత్తరాన్ని వ్రాశావు. నలుగురిలో అల్లరిచేస్తే నజీవితం ఏమవుతుందనుకున్నావు!"

ఇందిర మాటలు భరించలేక, చివరికి ఆమెయందున్న పవిత్రభావంతో క్షమించమని వేడుకున్నాను. "యిటువంటి పిచ్చివేషాలు ఎప్పుడువేయకు, యింకెప్పుడూ నీముఖం నాకు చూపించకు." ఆ వుత్తరాన్ని నా ముఖంమీద పారేసి వెళ్ళిపోయింది.

ఆ క్షణంలో భూమిలోకి దిగబడిపోతున్నట్లనిపించింది. నా వూహా సౌధాలన్నీ కూలిపోయాయి. నా ప్రేమ వెఱ్ఱివాడి ఆరాధనలా కనిపించిం ఆమె మనస్సు తెలుసుకోకుండా అభిమానించాను. నా వూహలతో తేలిపోతూ ఆమెను ఆరాధించాను. కాని, ఇందిర నా హృదయాన్ని గాయపరచి, నీచంగా భావించి అవమానించింది, ఆమె జీవితాన్ని నాశనం చేసేటంతటి శక్తినాలో లేదని ఆమెకేం తెలుసు!

ఇందిర నా దేవతని స్మృతులలో

గడచిన క్షణాలు కూడా నాశనమై పోయాయి. యిహ నాకు మిగిలింది ఆవేదన, కథకోసం వ్రాసిన ప్రేమలేఖ నా జీవితంలో ఆనందాన్ని శాశ్వతంగా నాశనం చేసింది. ఆ బాధకి తట్టుకోలేక పోయాను. నేను నిజాన్ని చెప్పినా పైగా నా వ్యక్తిత్వాన్ని విమర్శించారు. ఆ నాటినుండి మనుష్యులపై కక్ష తీరిక భావం చోటుచేసుకున్నాయి. నాలో ఆవేశం విజృంభించింది మనసులో అనేక భావాలు కదలుతుండేవి. వాటిని రూపాంతరం చేకూర్చాలని విశ్వప్రయత్నం చేసేవాడిని, స్త్రీకి హృదయం లేదు అదొక రబ్బరు బొమ్మగా చిత్రించాను. నా కథల్లో స్త్రీని చిత్తుగా నాశనం చేసే వాడిని. అప్పటికి నా లోకసి, కక్ష తగ్గక చివరకు చంపేసేవాడిని.

నేను ఒక ప్రఖ్యాత రచయితనయ్యాను. ఇందిర నా రచనల్ని విమర్శిస్తూ, ఎప్పుడూ ఒకేపోకడలో వున్న కథలు రాస్తుంటే పాఠకులు విసుగెత్తి చదవలేరు. ముఖ్యంగా నీ రచనలు చదువుతుంటే గత జీవితం జ్ఞప్తికి వస్తున్నది. రామూ! యంత్ర యుగంలో మానవుడు మారిపోతున్నాడు. అతను సాధించని దంటూలేదు. కాని ఏదిసాధించినా మానవుని జీవితానికి శాంతి కరువై పోతున్నది. ఆతనికి ఆనందం ఎలా ఎక్కడ లభిస్తుందో జీవితాన్ని నందనంలా ఎలా చేసుకోవాలో సూచిస్తూ వ్రాయి అని వ్రాసింది. అప్పుడే "కవి పించే జీవితంలో కనిపించని విషబిందువు" నవల వ్రాశాను. అందులో హీరోకు దేనికీ లోటుండదు. కాని అతని జీవితంలో శాంతి కరువైంది. అది ఎక్కడ లభిస్తుందోనని ప్రపంచమంతటా గాలిస్తాడు. ఇందిర వ్రాసినట్లు అతనికి శాంతి, ఆనందం ఎక్కడ లభిస్తాయో సూచించాను. ప్రేమపొందలేని వాడు చచ్చేవరకూ శాంతిని పొందలేడు అని అందుకే ఆవ్యక్తిని చంపేశాను. ఆదే నా చివరినవల. ఆనవల చదివి ఇందిర మళ్ళీ వ్రాసింది. "రామూ! నీ ప్రేమను అవమానించి, నిరాదారణంగా నీ మనసును గాయపరచాను. ఆరోజు ఆవేశంలో ఏమి మాట్లాడానో నాకే తెలియదు. నీలో అసంతృప్తి నిండుగా పేరుకని పోయింది. నీ బాధకు కారకురాలినని తెలుసుకుని చిత్రవధ పొందుతున్నాను. ఒక మంచి మనసును విరిచాను. యింతకన్నా నాకు దౌర్భాగ్యం ఏమున్నదీ జీవితానికి. నీ కీర్తి ప్రతిష్టలలో కూడా నేను కన్పిస్తున్నందుకు అదొక సంతోషం. నీ సుఖాన్నికోరే ఇందిర.

ఇందిర ఉత్తరం చదివిన తర్వాత నా నవలలు నాకే అసహ్యంగా నిలిచాయి. ఏ ఉద్దేశంతో వ్రాశాను అని పించింది. కేవలం నా మనసు అనుభవించే క్షోభను మదనపడే ప్రేమను ఆ విధంగా రూపొందించాను. అప్పుడు నాలో ఈ సంఘంపై తిరుగుబాటు ఒక విధమయిన ఆవేశం వెల్లులా ప్రవహించటంతో ఆ ఆవేశంలో వ్రాశాను ఇప్పుడు నా మనస్సులో నిర్మలత చోటు

చేసుకున్నది. హృదయం చెప్పలేనంఅగా తేలికపడింది. వ్రాద్దామని ప్రయత్నించినా ఏ భావం వచ్చేదికాదు. అంతా అస్తవ్యస్తంగా అయిపోయింది. ప్రేరణ కలిగినప్పుడు మనసు భావాలకోసం వెదుకుతూంటుంది. నాలో యిప్పుడేకదలికాలేదు. మనసు పూర్తి తృప్తిచేరుకున్నప్పుడు ఏ ఆలోచనకూ తావుండదు." రామకృష్ణ చెప్పటం ముగించాడు.

"మీ జీవితం అలా అయిపోవటానికి బాధ్యులు ఎవరో గుర్తించలేదా?" అతనిపై జాలి చోటుచేసుకుంది హరితలో.

"జరగవలసినది జరిగిన తరువాత ఎవరు కారకులయితేనేమి? నాకు నేనే నాశనంచేసుకున్నాననిపిస్తుంది. అప్పుడు నాలో [illegible] ప్రమేయం లేకపోతే ఇలా బాధపడుతూ గడపాల్సిన కర్మ ఉండేదికాదు. ఇందిర ప్రేమను పొందేవాడిని."

హరిత భారంగా లేచింది. అక్కడినుంచి కదిలి వెళ్ళిపోతో అతనివంక ప్రేమగా చూసింది.

మాగ్జైన్ ప్రింటయి అందరి చేతుల్లోకి వచ్చేసింది. ఒకటి రామకృష్ణకు పంపాడు. పుస్తకం తెరిచి పేజీలు తిప్పుతుంటగా "నేనెలా రచయితనయ్యాను" రామకృష్ణ వ్రాసినట్లుగా వుండటంతో ఊహించాడు. హరిత వ్రాసి తన పేరు పెట్టినదని. ఆమెను వెతుకుతూ అంతా చూశాడు. ఎక్కడా కనిపించలేదు హ్యాను ఇంటికి వెళ్ళిపోయిందని చెప్పటంతో సాయంత్రం వెళ్ళేందుకు నిర్ణయించుకున్నాడు.

సామాన్యంగా రామకృష్ణ ఎవరింటికి వెళ్ళడు. అంతకుముందు హరిత చెప్పటవలన తేలికగా తెలుసుకొని వెళ్ళాడు.... చుట్టూ కోటలా ప్రహరీవుంది. గేటుతీసుకొని లోపలకు ప్రవేశించాడు. గార్డెన్ చైర్‌లో కూర్చుని హరిత నవల చదువుకుంటోంది. చల్లగాలికి తన్మయత్వంతో వూగే పూలచెట్లు ప్రశాంత వాతావరణం అతనికి ఉల్లాసం కలిగించాయి.

"హరితాదేవీ." పారిజాతం చెట్టు దగ్గరనిలబడి పిలిచాడు.

హరితపుస్తకంమూసి తలఎత్తి మీరా రండి కూర్చోండి! అనితనులేచి అతనికి కుర్చీవేసింది.

రామకృష్ణ హరితనుచూస్తూ నిలబడిపోయాడు. పండువెన్నెల పొరలలోంచి తీసిన తెల్లని జరీచీరలో ఆమె సౌందర్యం అతన్ని ముగ్ధుణ్ణిచేసింది. గుండ్రని ముఖానికి విశాలనేత్రాలు, దొండపండులాంటి పెదవులు. హృదయాన్ని గిలిగింతలుపెట్టే చూపులు, జడలో దోబూచులాడే తెల్లనిమల్లెలు రామకృష్ణనుకదలనీయకుండాచేశాయి.

హరిత లోనికివెళ్ళి మరోకుర్చీ తెచ్చుకునికూర్చుంది. రామకృష్ణ చేతిలోని మేగ్జైన్ చూసి "మీకథ చాలాబాగుంది" అన్నది.

"నా జీవితాన్ని ఒక కథగా రాసివేశారు అందువలన నాకేమీ ప్రయో

జనం కనిపించలేదు హారితాదేవీ.... మీరు వ్రాసిన కథను నా పేరుతో వేయడం బాగుండలేదు. ముందుగా మీరు అలా చేస్తారని తెలిస్తే అసలు చెప్పేవాడినికాదు" నిష్ఠూరంగా మాట్లాడాడు.

హరిత తేలిగ్గా నవ్వి "మీ జీవితం అందరికీ తెలపాలనికాదు నాఅభిమతం ప్రేమించేవారు చివరికి నరకాన్ని ఎలా అనుభవిస్తారో వ్రాశాను. నిజంగా ప్రేమలో కనిపించేది ఏమీ లేదని జీవితాంతందిగులుతో కుంగిపోతూ వుండాలని చెప్పాను, వాళ్ళపిచ్చిగా ప్రేమించకుండా ముందుజాగ్రతవశాలనేఉద్దేశంతో వ్రాశాను."

"ప్రేమనేదిలేకపోతేయీ జీవితాలు ఎందుకు హరితాదేవీ.అందమైన వస్తువు కనిపించినప్పుడు అనుభవించాలని కోరుకోవటం తప్పంటారా. ఏ కోరికా లేనప్పుడు మనిషికి ఆనందం లభించే మార్గం ఎక్కడవుంది. ప్రతిమనిషి ప్రేమించాలి ప్రేమను పొందాలి. అనుభవించి తీరాలి"

"లోపలకురండి మా ఇల్లు చద్దువుగాని" లేచి ముందుకు నడిచింది.

హాలులోకి వెళ్ళగానే రామకృష్ణ ఆశ్చర్యపోయాడు. ఒక పెద్దలైబ్రరీలా వుంది, బీరువాలనిండా వేలగ్రంథాలు వున్నాయి. గోడలకు ప్రకృతి వెలివిరిసే చిత్రపటాలు వ్రేలాడు తున్నాయి.

"మీ కళా హృదయం నన్ను వరవశుడ్ని చేస్తోంది హరితాదేవీ" కలయ చూస్తూ అన్నాడు.

హరిత ఒక బీరువాలోంచి పుస్తకం తీసి అతనికి ఇచ్చింది. పుస్తకంచూసి నవ్వుకున్నాడు. అని తను రాసిన నవలే.

"రామకృష్ణగారూ! మీకు బాగాజ్ఞాపకం ఉండవచ్చునమకుంటాను. అందులో ఒకచోట ఆడదాని గురించేవ్రాసారు. మగవాడి కన్నీటికి ఆడది కారణ భూతురాలయితే ఆజీవితానికి సుఖము, శాంతి ఎప్పటికి లభించవు. అతనికన్నీటి శాపఫలితంగా ఆమె పతనమయిపోతుందని, వ్రాశారు. అలా ఎందుకు వ్రాశారు మిమ్మల్ని ఇందిర అవమానించిందనవేగా ఆ అనుభవంతో వ్రాశారు.

విరక్తిగా నవ్వాడు. "అనుభూతిగా మాత్రమే వ్రాశానుతప్ప సంఘంలో ప్రతిస్త్రీ నాశనమయిపోవాలనే ఉద్దేశం నాలోలేదు. ఒక చోట రచయిత్రి పక్షం ధర మగవాడిని శపిస్తూ వ్రాసింది. స్త్రీ కన్నీటికి పురుషుడు కారకుడు కాకూడదు అదే జరిగితే అతని జీవితంలో అంతకన్నా ఘోరమయినపాపంమరొకటి వుండదు, అది చదివిన తరువాతే అలా వ్రాశాను. ఆమె పురుషుడ్ని సరిగా అర్థం చేసుకోలేక అలా వ్రాసింది."

హరిత మాట్లాడకపోవటంతో ఆమె ముఖంలోకి చూశాడు. కనులు నీటితో నిండిపోయాయి. "మీరెందుకు బాధపడుతున్నారు!" ఆశ్చర్యపోతూ అన్నాడు.

పైట కొంగుతో కనులు వత్తుకుంది. బరువుగా శ్వాస వదులుతూ "అ

వసుంధరను నేనే। నా కలం పేరు అది యిక ఆమె పెదవి కదపలేకపోయింది.

రామకృష్ణ ఏం విన్నానోనని అచేతనంగా చూస్తూండిపోయాడు.

"నా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మీరు ఓడిపోయారు రామకృష్ణా! నేను ఆనాడు పత్రికలో నా కథ జీవితాన్ని వ్రాసివుంటే మీ స్థితి [illegible]ంగా వుండేది. ఇంటింటికో ప్రేమను పంచుకునేవారు, సత్యాన్ని ధైర్యంగా చెప్ప లేక అప్పుడుకూడా కల్పించి వ్రాశాను నా గురించి ఆ పత్రికలో మీరు చదివిందంతా అబద్ధం."

రామకృష్ణ ఆమె బాధను అర్థంచేసుకొని "మీవల్లనే నేనొక రచయిత నయ్యాను, నా ఆరాధ్య రచయిత్రిని చూశాననే సంతోషం" తృప్తిగా అన్నాడు.

హారిక అతని వంక కృతజ్ఞతగా చూసింది. అతని జీవిత పతనానికి తను కారకురాలయినా, యింకా అభిమానిస్తున్నాడు. తనను ఆరాధించే వ్యక్తికి నిజాన్ని చెప్పాలని నిశ్చయించుకుంది.

"చదువుకుంటున్న రోజుల్లో మా ఇంటిలో అద్దెకు ఒక మాష్టారుండేవారు. ఆయన సినిమా హీరోలా అందంగా వుండేవారు. ఆయన మాట్లాడుతుంటే అనురాగం వృష్టిపడుతుండేది. మంచి గాయకుడు కూడాను, శ్రావ్యంగా పాడుతుంటే నా హృదయం గాలిలో తేలిపోతున్నట్లనిపించేది. అతని ప్రవర్తనకు సహృదయతకు అభిమానం పెరగటంతో టువెపా కుర్రవ సమయం అతనితో సంభాషించటం జరిగేది. మా యిద్దరి మనసులు రానురాను దగ్గరయ్యాయి. అతని చూపులకు పరవశురాలనయి ప్రేమగా చూసేదాన్ని. రామారావు నాకు చేరువయ్యాడు. ప్రేమిస్తున్నానని చెప్పాడు. సిగ్గుతో తలవంచుకుని వుండిపోయాను. వెనకగా వచ్చి తన కౌగిలిలో బంధించాడు. బ్రతికున్నంత కాలం ఆ కౌగిలి విడిపోకూడదనిపించేది. అతని కొంటె చేష్టలకు తనువు పులకించేది. విరబూసిన వెన్నెలలో అతను పాడుతుంటే మైమరచి మయూరంలా నాట్యం చేసేదాన్ని. అలా వెన్నెల రాత్రులు గడిచిపోతూండేవి. అమావాస్యపు చీకటిరోజులు ప్రారంభమైనాయి. అతనిలో ఐక్యమయిపోవాలని కోరుకొనేదాన్ని. నా బలహీనతను అతను నా అందాన్ని అనుభవించాడు. మధురమైన రాత్రి గడచిపోయింది. ఎప్పటిలా అతను నావంక చూడటం మానేశాడు. అకస్మికమయిన ఆవేశానికి అతను సిగ్గుతో నన్ను తప్పించుకుంటున్నాడని భ్రమించాను. అతను మా వూరు నుంచి వెళ్ళిపోతున్నాడని తెలిసి యంతోభ అతన్ని కలిశాను, పెళ్ళి చేసుకుని సుఖంగా వుందు హరితా అన్నాడు. నివ్వెరపోయి చూశాను నీవే నాదైవం అని ఆరాధించి పూర్తిగా అంకితమయిపోయిన నన్ను మోసం చేస్తావా అని వేడుకున్నాను. పెద్దగా నవ్వాడు. "వేయి నదులుకలసి సాగరం పొంగినా చంద్రుడు

ందుతాడా!" అని వెళ్ళిపోయాడు. అతను చంద్రుడు. నేను తాకటానికి వీలులేని సాగరాన్ని అతన్ని అందుకోలేను. అతని భావనకు హృదయం బ్రద్దలయి పోయింది. నా జీవితం నాశనమయిపోయిందని చాలా రోజులు ఏడ్చాను. మమతను చంపుకోవాలని ప్రయత్నించాను. అతనులేని జీవితం శూన్యం అనిపించేది. మనసులో దిగులు, భరించలేని ఆవేదన నన్ను పూర్తిగా క్రుంగదీసేవి. నేను చేసినపనికి ఎవరికి చెప్పుకోను. అలా ఫలించని ప్రేమతో బరువెక్కిన హృదయంతో రాత్రింబవళ్ళు రాస్తూండిపోయేదాన్ని. నా బాధను వుపశమించుకోటానికి వ్రాసినవి కథలుగా రూపొందాయి. అలా వ్రాస్తూ తృప్తి పడటం అలవాటయి పోయింది. అలా రచయిత్రినయి పోయాను. ఇప్పుడు చెప్పండి ప్రేమలో కనిపించేది ఆనందమంటారా!"

హరిత జీవితాన్ని విన్న రామకృష్ణ ఆ షాక్‌నుంచి తేరుకోలేక పోయాడు చాలా సేపటివరకు.

"మీకెవరూ లేరా హరితాదేవి!" ఆ ఇంటిలో ఎవరూ కనిపించకపోవటంతో అడిగాడు.

"వున్నారు."

"ఎవరున్నారు?"

"మీరే!"

"నేనా! మీకేమవుతాను," అర్థంకాని వాడిలా అమాయకంగా అడిగాడు.

"మీ రచనలు ఆరాధించిన ఆరాధ్య రచయిత్రిని!" ఆమె అలా చెపుతుంటే రామకృష్ణ సిగ్గుతో తలవంచుకున్నాడు.

రెండు హృదయాలు గతాన్ని విస్మరించి చేరువయ్యాయి. ★

## ఎవరం గ్రుడ్డివారం

"ఉదయం" రోడ్డు ప్రక్కన
దీనముగా మూల్గుతూ
చలికి వణుకుతూ
చినిగి పీలికలయిన బట్టలతో
దీనముగా "బాబూ ధర్మం చెయ్యండి"
అని అడుగుచున్న భిక్షగాన్ని చూసి
నా మనసు కరిగింది
నా జేబులో పావలా బిళ్ళ
అతని పళ్ళెంలో ఖంగుమన్నది
సాయంత్రం:— సవేరా బారులో
డిమ్ము లైటు కాంతిలో
ఎయిర్—కండిషన్ గదిలో
నేను సీటు కోసం వెతక సాగాను
నలుగురి తరువాత ఒక సీటు
కనిపించింది అటు వైపు వెళ్ళుచుంటే
ఒకనికి నా కాలు తగిలింది
"క్యావో అంధె నై దిఖ్తా హై" అన్న
అతన్ని చూసి ఒక్క క్షణం
నివ్వెరపోయాను
అతను ఎవరో కాదు ఉదయం చూసిన
భిక్షగాడు.

—సంపటం
శ్రీనివాస నాయుడు